క్లుప్తంగా

పురందరదాసుకు పుష్పాంజలి

తిరుపతి కల్చరల్: దాస సాహిత్య పితామహుడు పురందరదాసు ఆరాధనా మహోత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా శుక్రవారం ఉదయం అలిపిరి వద్దనున్న పురందరదాసు విగ్రహానికి పలువురు కళాకారులు పుష్పాంజలి ఘటించారు. అంతకుముందు భజన మండళ్ల సభ్యులు సంకీర్తనలు ఆలపించారు. కార్యక్రమంలో టీటీడీ దాస సాహిత్య ప్రాజెక్టు ప్రత్యేకాధికారి పీఆర్ ఆనందతీర్థాచార్యుడు, ఇతర అధికారులు, భక్తులు, భజన మండళ్ల సభ్యులు పాల్గొన్నారు.

మహిళా వర్సిటీలో రచయితతో ముఖాముఖి

తిరుపతి సిటీ : పద్మావతి మహిళా వర్సిటీలో ఆంగ్లశాఖ ఆధ్వర్యంలో శుక్రవారం రచయితతో ముఖాముఖి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో ప్రముఖ దళిత రచయిత్రి ప్రొఫెసర్ చల్లపల్లి స్వరూపారాణి పాల్గొని విద్యార్థులకు పలు అంశాలపై సూచనలు ఇచ్చారు. సమకాలీన సాహిత్య ప్రపంచంలో కవితల ద్వారానే బహుజన జీవుల బతుకు చిత్రం ప్రతి ఫలిస్తుందన్నారు. ప్రముఖ రయిత రాసాని వెంకటరామయ్య తదితరులు పాల్గొన్నారు.

శ్రీవారిని దర్శించుకున్న ప్రముఖులు

తిరుమల: శ్రీవారిని శుక్రవారం మద్రాస్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ శివజ్ఞానం, ఏపీ ఇన్ఫర్మేషన్ కమిషనర్ ఇలాపురం రాజా, తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సూర్యపల్లి నంద, మంత్రులు అంబటి రాంబాబు, చెల్లబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ, తానేటి వనిత, ప్రభుత్వ విప్ శ్రీకాంత్ రెడ్డి, కన్నడ సినీ నటుడు దర్శన్, ఎమ్మెల్యే పుష్ప శ్రీవాణి దర్శించుకున్నారు. వీరికి ఆలయ అధికారులు ప్రత్యేక దర్శనం ఏర్పాట్లు చేశారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

తిరుపతి రూరల్: తిరుపతి నగరంలోని విద్యుత్ సబ్‌స్టేషన్ల పరిధిలో విద్యుత్ లైన్ల మరమ్మతులు, చెట్ల కొమ్మల తొలగింపు కారణంగా శనివారం పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపేస్తున్నట్టు ఎస్పీడీసీఎల్ తిరుపతి డివిజన్ ఈఈ వాసుదేవరెడ్డి తెలిపారు. ఉదయం 9 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు టీకేస్ట్రీట్, నాదమునివీధి, పొర్లవీధి, యాదవ వీధి, ఆకుతోట వీధి, రెడ్డి అండ్ రెడ్డి కాలనీ, కొర్లగుంట, భవానీ నగర్, రైల్వేకాలనీ, రుయా ఆసుపత్రి, బర్డ్ ఆసుపత్రి, అలిపిరి టోల్‌గేట్, కేటీ లేఅవుట్, అంబేడ్కర్‌కాలనీ, గాలివీధి, టీనగర్, మాడవీధి, ఎన్జీవోస్ కాలనీ, ఖాదీకాలనీ, రామచంద్రనగర్, శాంతినగర్, వరదరాజనగర్, యశోదనగర్, సిరిపురంకాలనీ, కేటీరోడ్డు, సప్తగిరినగర్, తిరుమల బైపాస్ రోడ్డు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదని, వినియోగదారులు సహకరించాలని కోరారు.

ఆస్ట్రేలియాలో భారతీయ ఆభరణాలతో మలబార్ షోరూం



సిడ్నీలో మలబార్ షోరూం ప్రారంభిస్తున్న ప్రముఖ క్రికెటర్ బ్రెట్‌లీ, సంస్థ అధినేతలు

తిరుపతి కల్చరల్: ఆస్ట్రేలియాలోని సిడ్నీ నగరంలో మొట్టమొదటి షోరూంను ఏర్పాటు చేసి మలబార్ గోల్డ్, డైమండ్స్ తొలి భారతీయ ఆభరణాల బ్రాండ్‌గా చరిత్ర సృష్టించడం హర్షణీయమని మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ షోరూం హెడ్ రెజీష్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రపంచ వ్యాప్తంగా 6వ అతి పెద్ద జ్యువెలరీ రిటైలర్‌గా పేరుగాంచిన మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ వివిధ దేశాలలో 340కు పైగా షోరూంలతో విస్తృతమైన రిటైల్ ఆభరణాల వ్యాపార సంస్థగా ఉనికిని చాటుకుందని తెలిపారు. సిడ్నీలో తమ గ్రూప్ షోరూంను ప్రముఖ ఆస్ట్రేలియా క్రికెటర్ బ్రెట్‌లీ ప్రారంభించారు.

తాగునీటి సమస్యపై ప్రత్యేక దృష్టి

తిరుపతి అర్బన్: వేసవి దృష్ట్యా జిల్లాలో తాగునీటి సమస్యకు తావులేకుండా చర్యలు చేపట్టాలని ఆర్‌డబ్ల్యూఎస్ జిల్లా అధికారి విజయకుమార్ ఆదేశించారు. ఆయన శుక్రవారం జేఈలు, డీఈలు, ఈఈలతో సమావేశమయ్యారు. నీటి సమస్య ఉన్న గ్రామాలను గుర్తించి నివేదిక ఇవ్వాలన్నారు. అవసరమైన చోట బోర్లు వేయాలని చెప్పారు.

యువత భవిష్యత్తుకు బంగారు బాటలు



సుందరయ్య నగర్‌లో నిర్వహించిన ఆత్మీయ సమావేశంలో మాట్లాడుతున్న భూమన అభినయ్‌రెడ్డి



ఎస్వీ యూనివర్సిటీలో నిర్వహించిన ఆత్మీయ సమావేశంలో మాట్లాడుతున్న భూమన అభినయ్‌రెడ్డి

- దేశానికే ఆదర్శంగా తిరుపతి నగరం
- 20 ఏళ్లలో ఎవరూ చేయని విధంగా అభివృద్ధి పనులు
- వచ్చే ఎన్నికల్లో ఓట్లు వేసి వైఎస్సార్ సీపీని గెలిపించండి
- ఆత్మీయ సమావేశాల్లో డిప్యూటీ మేయర్ భూమన అభినయ్‌రెడ్డి

తిరుపతి మంగళం : రానున్న ఎన్నికల్లో వైఎస్సార్ సీపీని ఆదరించి గెలిపిస్తే తిరుపతిలో ఐటీ హబ్‌లను తీసుకొచ్చి యువత భవిష్యత్తుకు బంగారు బాటలు వేస్తామని తిరుపతి డిప్యూటీ మేయర్, తిరుపతి సమన్వయకర్త భూమన అభినయ్‌రెడ్డి హామీ ఇచ్చారు. ఆయన శుక్రవారం ఎస్వీయూలోని నాన్ టీచింగ్ ఉద్యోగులు, సుందరయ్యనగర్‌లోని రజకులు, డీపీఆర్ కల్యాణ మండపంలో కొర్లగుంటలోని మహిళలతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ తిరుపతి డిప్యూటీ మేయర్‌గా ప్రజలు తనకు ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తిరుపతి నగర అభివృద్ధికి ఎంతో కృషి చేశానని గుర్తు చేశారు. 20 ఏళ్లలో ఎవరికీ సాధ్యం కాని అభివృద్ధిని చేసి చూపానన్నారు. వచ్చే ఎన్నికల్లోనూ వైఎస్సార్ సీపీని గెలిపిస్తే తిరుపతిని దేశానికే ఆదర్శ నగరంగా తీర్చిదిద్దుతామని చెప్పారు. మాస్టర్ ప్లాన్ రోడ్లు నిర్మించేటప్పుడు అనేక ఒడిదుడుకులు ఎదురైనా వెనక్కి తగ్గకుండా ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పని చేశామన్నారు. 22 మాస్టర్ ప్లాన్ రోడ్లతో తిరుపతిలోని రహదారులు స్వర్గధామంగా మారాయని వివరించారు. అలాగే 22ఏను రద్దు చేయించి 8 వేల కుటుంబాల్లో వెలుగులు నింపామన్నారు. జగనన్న సహకారంతో 26 వేల మంది పేదలకు సొంతింటి కల నెరవేర్చామన్నారు. ప్రతి ఒక్కరూ జగనన్నకు ఓట్లు వేసి తిరిగి గెలిపించుకుంటే రాష్ట్రంలో సంక్షేమం మరింత విరాజిల్లుతుందన్నారు. రానున్న రోజుల్లో తిరుపతిని క్రైం ఫ్రీ సిటీగా, అత్యంత పరిశుభ్రమైన నగరంగా తీర్చిదిద్దనున్నట్లు చెప్పారు. ఎన్నికల సమయంలో వచ్చి ఓట్లు వేస్తే అవిచేస్తాం ఇవి చేస్తామని చెప్పి మోసం చేసే తత్వం కాదన్నారు.



ఆత్మీయ సమావేశానికి హాజరైన రజకులు

15న చిత్తూరులో జాబ్ మేళా

తిరుపతి అర్బన్: చిత్తూరులోని విజ్ఞాన సుధ డిగ్రీ, పీజీ కళాశాలలో ఈ నెల 15వ తేదీన రీజినల్ జాబ్ మేళా నిర్వహించనున్నట్లు జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారి ఆర్.లోకనాథం శుక్రవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఇందులో రాయలసీమ జిల్లాలతోపాటు నెల్లూరుకు చెందిన వారు కూడా హాజరుకావచ్చని తెలిపారు. ఈ రీజినల్ జాబ్ మేళాకు ఐటీ సెక్టార్, బీపీవో సెక్టార్, ఎలక్ట్రానిక్ సెక్టార్, రిటైల్ సెక్టార్, మ్యానుఫ్యాక్చరింగ్ సెక్టార్, బీఎఫ్ఎస్ఐ సెక్టార్లకు సంబంధించిన 100కు పైగా బహుళ జాతీయ కంపెనీల్లో ఉద్యోగాల కోసం ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఐదో తరగతి, పదో తరగతి, ఇంటర్మీడియట్, ఐటీఐ, డిప్లొమా, ఏదైనా డిగ్రీ, బీటెక్ ఏదైనా పీజీ ఉత్తీర్ణత అయిన యువతీ యువకులు ఈ రీజినల్ జాబ్ మేళాకు అర్హులన్నారు. ఈ రీజినల్ జాబ్ మేళాలో అర్హత సాధించిన యువతీ యువకులకు నెలకు రూ.13 వేల నుంచి రూ.30 వేల వరకు కనీస వేతనం ఉంటుందన్నారు. ఈ జాబ్ మేళాకు హాజరయ్యే యువతీ యువకులు రిజిస్ట్రేషన్ లింకులో తప్పనిసరిగా తమ పేర్లు నమోదు చేసుకోవాలని తెలిపారు. మేళాకు హాజరయ్యే వారు ఆధార్ కార్డ్, సర్టిఫికెట్లు తప్పనిసరిగా తీసుకునిరావాలని కోరారు. అదనపు సమాచారం కోసం 90635 61786, 84658 30771, 8142 509017 నంబర్లలో సంప్రదించాలన్నారు.

బలిజలు ఐకమత్యంగా ఉండాలి



మాట్లాడుతున్న డిప్యూటీ మేయర్ ముద్రనారాయణ

తిరుపతి మంగళం : తిరుపతి నగరంలోని బలిజ కులస్తులు ఐకమత్యంగా ఉండాలని డిప్యూటీ మేయర్ ముద్రనారాయణ కోరారు. అయన శుక్రవారం రామచంద్ర పుష్కరిణి సమీపంలోని ఓ ఫంక్షన్ హాల్లో బలిజలతో సమావేశమయ్యారు. ఆయన మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో బలిజలంతా ఏకమై తిరుపతిలో వైఎస్సార్ సీపీని గెలిపించుకుందామని తెలిపారు. రాష్ట్రంలో జగనన్న, తిరుపతిలో కరుణన్న బలిజలకు చేసిన మేలును గుర్తు చేశారు. కొంతమంది నాయకులకు ఎన్నికల సమయంలోనూ బలిజలు గుర్తుకు వస్తారని తెలిపారు. అలాంటి వారి మాయమాటలను నమ్మవద్దన్నారు. కులాలను కాకుండా అభివృద్ధిని చూసి ఓట్లు వేయాలని కోరారు. 20 ఏళ్లలో తిరుపతిలో ఎన్నడూ లేనంతగా జగనన్న సహకారంతో కరుణన్న, అభినయ్‌రెడ్డి అభివృద్ధి పనులు చేశారని తెలిపారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు పొన్నాల చంద్ర, దూది కుమారి, సునీత, బలిజ నాయకులు నీలం బాలాజీ, బెల్లం రమేష్, ఎం.సునీల్ చక్రవర్తి, బాలిశెట్టి కిషోర్, వై.సురేష్, నందగోపాల్, దొరైరాజ్, చందురాయల్, దినేష్‌రాయల్, సురేష్‌రాయల్, మద్దాలి శేఖర్, వెంకటేష్‌రాయల్, దూది శివ, పసుపులేటి సురేష్, రమణమ్మ, రాజేశ్వరి పాల్గొన్నారు.

యథేచ్ఛగా మజ్జిగ కాలువ ఆక్రమణ

- రూ.7 కోట్ల భూమి కబ్జా
- పగలే ప్రహరీ గోడ కడుతున్న వైనం
- పట్టించుకోని రెవెన్యూ అధికారులు



తిరుపతి రూరల్ పోలీస్ స్టేషన్ ఎదుట మజ్జిగ కాలువను ఆక్రమించి నిర్మించిన ప్రహరీ గోడ

తిరుపతి రూరల్: తిరుపతి అర్బన్ మండలంలో రూ.కోట్ల విలువైన కాలువ పోరంబోకు స్థలం కబ్జాకు గురైంది. ఇందులో రెవెన్యూ, పోలీసు అధికారులే సూత్రదారులన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. తిరుపతి అర్బన్ సర్వే నంబర్ 242/1బిలో గల 35 సెంట్ల మజ్జిగ కాలువ కబ్జాకు గురైంది. కబ్జాదారులు పోలీసు, రెవెన్యూ అధికారులతో చేతులు కలిపి సులువుగా కొట్టేశారు. ఇది ఏ మారుమూలనో కాదు తిరుపతి రూరల్ పోలీస్ స్టేషన్ ఎదురుగా, అర్బన్ తహసీల్దార్, ఎస్పీ కార్యాలయానికి కూతవేటు దూరంలోనే. ఇంతజరుగుతున్నా ఏ ఒక్క అధికారీ పట్టించుకోకపోవడం గమనార్హం.

బలహీనవర్గాలు పోరాడినా....

గతేడాది నవంబర్‌లో మజ్జిగ కాలువ పోరంబోకు స్థలాన్ని ఆక్రమణదారులు చదును చేయగా స్థానికంగా ఉన్న బడుగు, బలహీన వర్గాల ప్రజలు అడ్డుకుని అంబేడ్కర్ చిత్రపటాన్ని ఏర్పాటు చేశారు. అంతేకాకుండా ముత్యాలరెడ్డిపల్లి పోలీసు స్టేషన్ ముందు బైఠాయించి నిరసన తెలిపారు. కోట్లాది రూపాయల విలువ చేసే భూమి ఆక్రమణకు గురవుతున్నా రెవెన్యూ అధికారులు పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తంచేశారు. పేదవాడు సెంటు భూమిలో గుడిసె వేసుకుంటే రెవెన్యూ సిబ్బంది హుటాహుటిన తొలగించి నానా హంగామా చేస్తారని, రూ.7 కోట్ల విలువైన 35 సెంట్ల ప్రభుత్వ కాలువ భూమి కబ్జా గురి అవుతుంటే రెవెన్యూ అధికారులు స్పందించకపోవడం ఏమిటని ప్రశ్నిస్తున్నారు. ఇటీవల జరిగిన తహసీల్దార్ల బదిలీల గ్యాప్‌ను చూసుకుని కబ్జారాయుళ్లు ఆక్రమించుకున్న కాలువను చదునుచేసి చుట్టూ ప్రహరీ సైతం నిర్మించారు. ఇంత జరుగుతున్నా రెవెన్యూ, పోలీస్ అధికారులు అటువైపు కన్నెత్తి చూడడం లేదని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేశారు. జిల్లా కలెక్టర్ స్పందించి పూర్తి స్థాయిలో విచారించి ఆక్రమణదారులపైనే కాకుండా వారికి అండగా నిలిచిన తిరుపతి అర్బన్ రెవెన్యూ అధికారులు, పోలీసులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

రుయా ఆస్పత్రి వద్ద పారిశుద్ధ్య కార్మికుల నిరసన

తిరుపతి తుడా: తిరుపతి రుయా ఆసుపత్రిలో పారిశుధ్య నిర్వహణ చేపట్టిన ఏ వన్ కాంట్రాక్ట్ సంస్థపై విచారణ జరిపి పారిశుధ్య కార్మికులకు న్యాయం చేయాలని ఏఐటీయూసీ సీపీఐ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాన్ని నిర్వహించారు. రుయా పరిపాలన కార్యాలయం వద్ద శుక్రవారం పారిశుధ్య కార్మికులతో కలిసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యదర్శి మురళి మాట్లాడుతూ పారిశుధ్య నిర్వహణ బాధ్యతలను దక్కించుకున్న ఏ వన్ కాంట్రాక్ట్ సంస్థ ప్రభుత్వ ధనాన్ని లూటీ చేస్తోందన్నారు. కార్మికులకు రూ.12000 మాత్రమే చెల్లిస్తూ వారి కడుపు కొడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏఐటీయూసీ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు చంద్రశేఖర్‌రెడ్డి, కె.రాధాకృష్ణ మాట్లాడుతూ కాంట్రాక్టు సంస్థపై శాఖపరమైన చర్యలు తీసుకుని దోచుకున్న డబ్బును తిరిగి ప్రభుత్వ ఖజానాకు చేరేలా కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కార్మిక సంఘ నాయకులు, పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే పెళ్లి కానుక పంపిణీ



పెళ్లి కానుక అందజేస్తున్న అశోక్‌రెడ్డి, వైఎస్సార్ సీపీ నాయకులు

తిరుపతి మంగళం : మంగళం సప్తగిరినగర్ గ్రామ పంచాయతీలో ఉంటున్న నూతన వరుడు శ్రీనివాసురాజుకు ఎమ్మెల్యే చెవిరెడ్డి, తుడా చైర్మన్ మోహిత్ రెడ్డి పెళ్లి కానుక పంపించారు. వాటిని శుక్రవారం పంచాయతీ ఇన్‌చార్జ్, ఉప సర్పంచ్ అశోక్‌రెడ్డి, పంచాయతీ అధ్యక్షుడు షేక్ మహ్మద్ కాసీమ్, వార్డు సభ్యులు దీపశ్రీ, మురగేష్, సుధాకర్‌రెడ్డి, నాయకులు సురేంద్రరెడ్డి, మల్లెల నాగరాజు, భాస్కర్‌రెడ్డి, మణి, దేవరాజులు, రాజేష్, కుమార్‌రెడ్డి, ఏపీఆర్‌వో వాసులు అందజేశారు. ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి వరుడి తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు.

జేఈవో సదాభార్గవికి ఘన సన్మానం



జేఈవో సదా భార్గవిని సత్కరిస్తున్న టీటీడీ ఈవో ఏవీ.ధర్మారెడ్డి, జేఈవో వీరబ్రహ్మం

తిరుపతి కల్చరల్: టీటీడీ జేఈవో సదా భార్గవి సేవలు అనిర్వచనీయమని ఈవో ఏవీ ధర్మారెడ్డి కొనియాడారు. జేఈవో సదా భార్గవి బదిలీ సందర్భంగా శుక్రవారం రాత్రి మహతి కళాక్షేత్రంలో ఆమెను ఘనంగా సన్మానించి ఆత్మీయ వీడ్కోలు పలికారు. ధర్మారెడ్డి మాట్లాడుతూ సదా భార్గవి టీటీడీలో ఆరోగ్యం, విద్య విభాగాలతో పాటు ఇతర విభాగాలను చక్కగా నిర్వహించారని పేర్కొన్నారు. సిమ్స్ అసుపత్రిని ఆరు నెలల్లో ఎంతో అభివృద్ధి చేశారని తెలిపారు. అవయవ మార్పిడి కోసం స్విమ్స్‌లో అన్ని వసతులు కల్పించారని, తద్వారా అవయవ మార్పిడి శస్త్ర చికిత్సలు విజయవంతంగా నిర్వహించారన్నారు. టీటీడీ డిగ్రీ కళాశాలలకు న్యాక్ ప్లస్ గ్రేడుతో పాటు అటానమస్ హోదా లభించేందుకు ఎంతో కృషి చేశారన్నారు. ఉద్యోగులకు ఇళ్ల స్థలాలు ఇప్పించడలో జేఈవో ప్రముఖ పాత్ర పోషించారని తెలిపారు. జేఈవో సదా భార్గవి మాట్లాడుతూ టీటీడీలో పనిచేసే అవకాశం కలగడం తన పూర్వజన్మ సుకృతమన్నారు. తనకు సహకరించిన టీటీడీ మాజీ చైర్మన్ వైవీ.సుబ్బారెడ్డి, ప్రస్తుత చైర్మన్ భూమన కరుణాకరరెడ్డి, ఈవో, అధికారులు, సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. జేఈవో వీరబ్రహ్మం, సీవీఎస్‌వో నరసింహ కిషోర్, స్విమ్స్ డైరెక్టర్ డాక్టర్ ఆర్‌వీ.కుమార్, డీఈవో ఎం.భాస్కర్ రెడ్డి, పాంచరాత్ర ఆగమ సలహాదారు శ్రీనివాసాచార్యులు, ఎస్టేట్ విభాగం ప్రత్యేకాధికారి మల్లికార్జున, క్యాటరింగ్ ప్రత్యేకాధికారి శాస్త్రి, సంక్షేమ విభాగం డెప్యూటీ ఈవో స్నేహలత, ఎస్వీబీసీ సీఈవో షణ్ముఖ్‌కుమార్, న్యాయాధికారి వీర్రాజు, ఎఫ్ఏసీఏవో బాలాజీ, రవాణా జీఎం శేషారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కానిస్టేబుల్‌కు ఘన నివాళి



నివాళులర్పిస్తున్న ఎస్పీ శ్రీనివాస్, డీఎస్పీ చెంచుబాబు, అధికారులు, సిబ్బంది

తిరుపతి మంగళం : అన్నమయ్య జిల్లా కేవీపల్లి వద్ద ఎర్రచందనం స్మగ్లర్ల కారు ఢీకొని మరణించిన కానిస్టేబుల్ గణేష్ (32) మృతికి శుక్రవారం టాస్క్‌ఫోర్స్ అధికారులు, సిబ్బంది ఘనంగా నివాళులర్పించారు. టాస్క్‌ఫోర్స్ ఎస్పీ శ్రీనివాస్ మాట్లాడుతూ టాస్క్ ఫోర్సు కార్యాలయంలోని ఒక సమావేశ మందిరానికి గణేష్ పేరు పెడతామని, గణేష్ స్మారక సమావేశ మందిరంగా నామకరణం చేస్తామని తెలిపారు. సిబ్బందికి వ్యక్తిగత రక్షణకు తీసుకోవాల్సిన అంశాలపై వివిధ శాఖల నుంచి శిక్షణ ఇప్పించడానికి చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. గణేష్ కుటుంబానికి తగిన సహాయ సహకారాలను అందజేస్తామన్నారు. గణేష్ మరణానికి కారకులను పట్టుకుని, వారికి శిక్ష పడేలా చేయడం ఆయనకు సమర్పించే నిజమైన నివాళి అవుతుందని తెలిపారు. డీఎస్పీ చెంచుబాబు సిబ్బంది వ్యక్తిగత భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. ఆర్ఐ (ఏఆర్) సురేష్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ టాస్క్‌ఫోర్స్ సిబ్బంది నుంచి గణేష్ కుటుంబానికి ఆర్థికంగా సహాయం చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో సీఐలు శ్రీనివాసులు, సురేష్ కుమార్, ఆర్ఐలు కృపానంద, చిరంజీవులు, ఏసీఎఫ్ శ్రీనివాస్, ఎఫ్ఆర్‌ఓ మురళీకృష్ణ పాల్గొన్నారు.

ఆర్టీసీ ఉద్యోగుల రక్తదానం

తిరుపతి అర్బన్: రోడ్డు భద్రతా మాసోత్సవాలను పురస్కరించుకుని శుక్రవారం తిరుపతి సెంట్రల్ బస్టాండ్ ఆవరణలో పలువురు ఆర్టీసీ ఉద్యోగులు రక్తదానం చేశారు. వారికి డీపీటీవో చెంగల్‌రెడ్డి, డిపో మేనేజర్ బాలాజీ సర్టిఫికెట్లు అందజేశారు. వారు మాట్లాడుతూ రక్తదానం చేయడం ద్వారా ఆపదలో ఉన్న వారికి ప్రాణదానం చేసినట్టేనని పేర్కొన్నారు.

సర్వైకల్ క్యాన్సర్‌పై అవగాహన ఉండాలి



కార్యక్రమంలో మాట్లాడుతున్న వీసీ భారతి

తిరుపతి సిటీ : మహిళలు సర్వైకల్ క్యాన్సర్‌పై అవగాహన కలిగివుండాలని పద్మావతి మహిళా వర్సిటీ వీసీ భారతి తెలిపారు. వర్సిటీలోని మహిళా అధ్యయన కేంద్రం, టాటా ట్రస్ట్ ఆఫ్ క్యాన్సర్ ఫ్రీ ఇండియా సంయుక్తంగా శుక్రవారం ఇందిరా ప్రియదర్శిని ఆడిటోరియంలో సర్వైకల్ క్యాన్సర్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా ప్రతి ఆరుగురిలో ఒకరు క్యాన్సర్ బారిన పడి మృతి చెందుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. 2050 సంవత్సరానికి క్యాన్సర్ బారిన పడే మృతుల సంఖ్య 77 శాతం పెరుగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. సర్వైకల్ క్యాన్సర్‌ను తొలి దశలోనే గుర్తించి చికిత్స తీసుకుంటే పూర్తిగా నయం చేసుకోవచ్చని తెలిపారు. టాటా ట్రస్ట్ క్యాన్సర్ హాస్పిటల్ జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ పీవీ హేమంత్ కుమార్ మాట్లాడుతూ జిల్లాలో సర్వైకల్ క్యాన్సర్‌పై మహిళలకు అవగాహన కల్పిస్తున్నామని, స్కీనింగ్ పరీక్షలు క్రమం తప్పకుండా నిర్వహిస్తున్నామని తెలిపారు. పొగతాగడం, మద్యం సేవించడం, అధిక బరువు, వంశపారంపర్యం తది తర కారణాల వల్ల క్యాన్సర్ సంక్రమించే అవకాశం ఉందన్నారు. కార్యక్రమంలో నీరజ, హైమావతి, లక్ష్మీ, వర్సిటీ అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మైమరపించిన దాసపదాల సంకీర్తన గానం



విశేషాలంకరణలో మలయప్ప స్వామి

తిరుమల: తిరుమలలోని నారాయణగిరి ఉద్యానవనాలు శుక్రవారం సాయంత్రం పురందర దాసుల వారి సంకీర్తనలతో మారుమోగాయి. పురందరదాసులు ఆరాధన మహోత్సవాలు రెండో రోజుకు చేరుకున్నాయి. ముందుగా శ్రీవారు ఉభయదేవేరులతో కలిసి నారాయణగిరి ఉద్యానవనాలకు వేంచేపు చేశారు. సాయంత్రం నిర్వహించిన ఊంజల్ సేవలో దాస సంకీర్తనల గానం భక్తులను మైమరపింపజేసింది. ఉడిపి పాలిమారు మఠాధిపతి శవిద్యాధీశ తీర్థ స్వామీజీ, ఉత్తరాధికారి విద్యారాజేశ్వతీర్థ స్వామీజీ పాల్గొన్నారు. టీటీడీ దాస సాహిత్య ప్రాజెక్టు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో దాస భక్తులు సామూహికంగా పురందరదాస కృతులను ఆలపించారు. టీటీడీ దాససాహిత్య ప్రాజెక్టు ప్రత్యేకాధికారి ఆనందతీర్థాచార్యులు, ఇతర అధికారులు, 3,500 మందికి పైగా భజన మండళ్ల సభ్యులు పాల్గొన్నారు.

ప్రతి విద్యార్థీ ఉన్నత స్థాయికి ఎదగాలి



విద్యార్థులతో తుడా చైర్మన్, వైఎస్సార్ సీపీ చంద్రగిరి నియోజకవర్గ సమన్వయకర్త చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి

రామచంద్రాపురం: ప్రతి పేద విద్యార్థీ ఉన్నత స్థాయికి ఎదగాలని తుడా చైర్మన్, వైఎస్సార్ సీపీ చంద్రగిరి నియోజకవర్గ సమన్వయకర్త చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి ఆకాంక్షించారు. ఆయన శుక్రవారం సోదరుడు ధ్యానేష్‌రెడ్డి, మండల ఇన్‌చార్జి నల్లందుల సుధాకర్‌రెడ్డితో కలసి రామచంద్రాపురం మండలంలోని 22 ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న 914 మంది విద్యార్థులకు విద్యాసామగ్రి అందజేశారు. ఆయన మాట్లాడుతూ విద్యా రంగంలో రాష్ట్రాన్ని దేశానికే ఆదర్శంగా నిలిపిన జగనన్నను స్ఫూర్తిగా తీసుకుని ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి ఆశీస్సులతో బృహత్తర కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. ఒకటి నుంచి పదో తరగతి వరకు పరీక్షలు ప్రారంభమవుతున్న తరుణంలో నోటు పుస్తకాలు ఎంతో ఉపయుక్తంగా ఉంటాయన్నారు. విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని చెప్పారు. జగనన్న ప్రభుత్వం నాడు–నేడు ద్వారా ఆధునిక సదుపాయాలతో సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారని పేర్కొన్నారు. ఆధునిక విద్యను అందించడానికి ఐఎఫ్‌బీ ప్యానల్ బోర్డులు, బైజూస్ కంటెంట్ కలిగిన ట్యాబులు, స్మార్ట్ టీవీలు ఏర్పాటు చేశారని తెలిపారు. విద్యార్థులు పోటీ పరీక్షల్లో రాణించడానికి సీబీఎస్‌సీ సిలబస్, ఆంగ్ల విద్యను ప్రవేశపెట్టారని వివరించారు. కార్యక్రమంలో జెడ్పీసీ ఢిల్లీరాణి, భానుకుమార్‌రెడ్డి, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ చంద్రశేఖర్‌రెడ్డి, డివిజన్ అధ్యక్షులు భాస్కర్‌రెడ్డి, బాబు యాదవ్, యశ్వంత్, కోటి, సర్పంచి గణపతిరెడ్డి, పుష్పకాంత్‌రెడ్డి, ఎంపీటీసీలు చంద్రశేఖర్‌రెడ్డి, రాజేష్, ఎంఈవోలు మార్కొండయ్య నాయుడు, జయవేలు తదితరులు పాల్గొన్నారు.

ప్రతి విద్యార్థీ ఉన్నత స్థాయికి ఎదగాలి


పనపాకంలో విద్యాసామగ్రి అందుకున్న విద్యార్థులతో చెవిరెడ్డి లక్ష్మీ


విద్యార్థులతో తుడా చైర్మన్, చంద్రగిరి నియోజకవర్గ సమన్వయకర్త చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి


పాకాల: కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు

- జగనన్న స్ఫూర్తితోనే విద్యార్థులకు పుస్తకాల వితరణ
- మంచి మార్కులు సాధించాలి
- తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి

రామచంద్రాపురం: ప్రతి పేద విద్యార్థీ ఉన్నత స్థాయికి ఎదగాలని తుడా చైర్మన్, వైఎస్సార్ సీపీ చంద్రగిరి నియోజకవర్గ సమన్వయకర్త చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి ఆకాంక్షించారు. ఆయన శుక్రవారం సోదరుడు ధ్యానేష్‌రెడ్డి, మండల ఇన్‌చార్జి నల్లందుల సుధాకర్‌రెడ్డితో కలసి రామచంద్రాపురం మండలంలోని 22 ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న 914 మంది విద్యార్థులకు విద్యాసామగ్రి అందజేశారు. ఆయన మాట్లాడుతూ విద్యా రంగంలో రాష్ట్రాన్ని దేశానికే ఆదర్శంగా నిలిపిన జగనన్నను స్ఫూర్తిగా తీసుకుని ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి ఆశీస్సులతో పుస్తకాల పంపిణీని చేపట్టినట్లు తెలిపారు. విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని చెప్పారు. జగనన్న ప్రభుత్వం నాడు–నేడు ద్వారా ఆధునిక సదుపాయాలతో సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారని పేర్కొన్నారు. ఆధునిక విద్యను అందించడానికి ఐఎఫ్‌బీ ప్యానల్ బోర్డులు, బైజూస్ కంటెంట్ కలిగిన ట్యాబులు, స్మార్ట్ టీవీలు ఏర్పాటు చేశారని తెలిపారు. విద్యార్థులు పోటీ పరీక్షల్లో రాణించడానికి సీబీఎస్‌సీ సిలబస్, ఆంగ్ల విద్యను ప్రవేశపెట్టారని వివరించారు. కార్యక్రమంలో జెడ్పీసీ ఢిల్లీరాణి, భానుకుమార్‌రెడ్డి, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ చంద్రశేఖర్‌రెడ్డి, డివిజన్ అధ్యక్షులు భాస్కర్‌రెడ్డి, బాబు యాదవ్, యశ్వంత్, కోటి, సర్పంచి గణపతిరెడ్డి, పుష్పకాంత్‌రెడ్డి, ఎంపీటీసీలు చంద్రశేఖర్‌రెడ్డి, రాజేష్, ఎంఈవోలు మార్కొండయ్య నాయుడు, జయవేలు పాల్గొన్నారు.

విద్యార్థులకు అండగా ఉంటాం

పాకాల: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విద్యకు పెద్ద పీట వేశారని, ఆయన బాటలోనే నడుస్తూ విద్యార్థులకు అండగా ఉంటామని చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డి తెలిపారు. ఆయన శుక్రవారం బందార్లపల్లి, అచ్చమ్మ అగ్రహారం, కె.వడ్డేపల్లి, గాదంకి, శంఖంపల్లి పాఠశాలలు, ప్రభుత్వ బాలుర, బాలికల జూనియర్ కళాశాలలు, డిగ్రీ కళాశాలల్లో విద్యార్థులకు పుస్తకాలు వితరణ చేశారు. ఆయన మాట్లాడుతూ తన తండ్రి చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, తన అన్న, తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి, తమ కుటుంబ సభ్యులు నిత్యం విద్యార్థులకు సేవ చేయడానికి ముందుంటామని తెలిపారు. గతంలో పాఠశాలల్లోని చిన్నారులకు, కళాశాలల్లోని విద్యార్థులకు ప్రత్యేకంగా మెడికల్ క్యాంపులు నిర్వహించి వైద్య పరీక్షలు చేయించి మందులు అందజేసినట్టు తెలిపారు. సుమారు వైద్య శిబిరాలు నిర్వహించి ఉచితంగా 36 రకాల వైద్య పరీక్షలు చేయించినట్టు పేర్కొన్నారు. తమ సంపాదనలో 75 శాతం ప్రజలకే ఖర్చు చేస్తామని, ఇది చాలా సంతోషం కలిగిస్తుందన్నారు.

విద్యార్థులు మంచి మార్కులు సాధించాలి

ప్రతి ఏటా విద్యార్థులకు పుస్తకాలు అందజేస్తున్నామని, పరీక్షల్లో మంచి మార్కులు సాధించి పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలన్నారు. విద్యార్థులను సంక్షేమాన్ని కాంక్షించే ముఖ్యమంత్రి ఉన్నారని, విద్య కోసం రూ.కోట్లు ఖర్చు చేస్తున్నారుని గుర్తు చేశారు. విద్యా దీవెన, వసతి దీవెన, ఫీజ్ రీయింబర్స్‌మెంట్, అమ్మ ఒడి, విదేశీ విద్యాదీవెన పథకాలతో పేద పిల్లలను ఆదుకుంటున్నారని చెప్పారు. నాడు–నేడు కింద పాఠశాలలు, కళాశాలల రూపురేఖలను మార్చినట్టు తెలిపారు. అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ఆంగ్ల విద్యను ప్రవేశ పెట్టిన ఘనత కూడా మన జగనన్నకే దక్కుతుందని వివరించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ఎస్‌ఆర్.జయదేవ్‌నాయుడు, ఎంపీపీ లోకనాథం, కన్వీనర్ నంగా నరేష్‌రెడ్డి, స్టేట్ బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ రఘుపతి, సర్పంచులు ఎస్.కస్తూరి, సునిత, వరలక్ష్మి, కళావతి, ఖాజామస్తాన్, రహీం, ఏఎంసీ చైర్మన్ లింగయ్య, మాజీ ఏఎంసీ చైర్మన్ మునీర్, డివిజన్ అధ్యక్షులు హరిప్రసాద్‌రెడ్డి, నంగా కపిలేశ్వర్‌రెడ్డి, భాస్కర్‌నాయుడు, గుండ్లూరి సురేష్, హెచ్‌ఎంలు సుభద్ర, మహ్మద్‌రఫీ, జార్జ్, సుబ్రమణ్యం, వెంకటనారాయణ చౌదరి, మోహన్, ప్రిన్సిపాళ్లు బీటీశ్వర్‌రెడ్డి, మొహిద్దీన్‌బాషా, మచ్చా వెంకటఎర్రయ్య తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు పుస్తకాల పంపిణీ

చంద్రగిరి: విద్యతోనే పేదల అభ్యున్నతి సాధ్యమని రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి నిర్ణయించి అనేక విప్లవాత్మక కార్యక్రమాలు అమలుచేస్తోందని ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి సతీమణి చెవిరెడ్డి లక్ష్మీ తెలిపారు. ఆమె శుక్రవారం పనపాకం, కల్‌రోడ్డుపల్లి, అగరాల, రాయలపురం, పిచ్చినాయుడుపల్లి, శానంబట్ల, తొండవాడ పంచాయతీల్లోని ప్రభుత్వ పాఠశాలల్లోని 2500 మంది విద్యార్థులకు నోటు పుస్తకాలు, ప్యాడ్లు, ఫజిల్ షీట్లు అందజేశారు. ఆమె మాట్లాడుతూ దేశంలోనే ఎక్కడా లేని విధంగా ఏపీలో నాడు–నేడు ద్వారా ప్రభుత్వ స్కూళ్లను అభివృద్ధి చేశారని తెలిపారు. సీఎం వైఎస్ జగన్ స్ఫూర్తితో చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి విద్యార్థులను ప్రోత్సహిస్తున్నారని గుర్తు చేశారు. పరీక్షలు ప్రారంభంకానున్న నేపథ్యంలో విద్యార్థులకు విద్యా సామగ్రి అందజేస్తున్నట్టు తెలిపారు.

విద్యార్థులు విద్యలో రాణించాలి

భాకరాపేట: విద్యార్థులు బాగా చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని చిన్నగొట్టిగల్లు ఎంపీపీ యుగంధర్‌రెడ్డి, చెవిరెడ్డి ఆకాష్ రెడ్డి ఆకాంక్షించారు. వారు శుక్రవారం దేవరకొండ, చిట్టెచెర్ల, దీన్‌దార్లపల్లె పంచాయతీల్లోని పాఠశాలల విద్యార్థులకు విద్యా సామగ్రి అందజేశారు. వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పేద విద్యార్థులను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి ఆధ్వర్యంలో పుస్తకాలు, పెన్నులు అందజేస్తున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచులు విజయ్‌కుమార్, ధనలక్ష్మీ పాల్గొన్నారు.


విద్యార్థులకు పుస్తకాలను అందజేస్తున్న హర్షిత్‌రెడ్డి


విద్యార్థులతో ధ్యానేష్‌రెడ్డి, మండల ఇన్‌చార్జి నల్లందుల సుధాకర్‌రెడ్డి


విద్యార్థులకు నోటు పుస్తకాలు అందజేస్తున్న చెవిరెడ్డి ఆకాష్‌రెడ్డి

క్లుప్తంగా

మార్చి 4న త్యాగరాజ స్వామి ఆరాధనోత్సవాలు

చంద్రగిరి: పట్టణంలో మార్చి 4వ తేదీన త్యాగరాజ స్వామివారి ఆరాధన మహోత్సవాలను ఘనంగా నిర్వహించనున్నట్లు నిర్వాహకుడు పండ్లూరు మునిరత్నం తెలిపారు. ఆయన శుక్రవారం విలేకరులతో మాట్లాడుతూ అన్నామలై యూనివర్సిటీ డోలు ప్రొఫెసర్ టీజీ బాబు, కంచి కామకోటి పీఠం ఆస్థాన విద్వాన్ బీఆర్ వెంకటేష్, రాష్ట్ర వైఎస్సార్ సాఫల్య పురస్కార్ గ్రహీత వి.సత్యనారాయణ, గుంటూరు సంగీత కళాశాల నాదస్వర అధ్యాపకుడు సుబ్బారామయ్య తదితరులు పాల్గొంటారని తెలిపారు. 4వ తేదీ సాయంత్రం 6.30 గంటలకు నాదస్వర కచేరి, రాత్రి 8 గంటలకు సాక్సాఫోన్ కచేరి ఉంటాయని తెలిపారు.

పోలింగ్ బూత్‌ల పరిశీలన



చంద్రగిరి: సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో పోలింగ్ బూత్‌ల పటిష్టతపై తహసీల్దార్ మారుతి శుక్రవారం తనిఖీలు చేశారు. ర్యాంప్‌లు, మరుగుదొడ్లు, తాగునీరు, విద్యుత్, ఇంటర్నెట్ సౌకర్యం, ప్రహరీగోడ వంటివి ఉన్నాయా లేదా అని పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ పోలింగ్ బూత్‌లలో కావాల్సిన మౌలిక సదుపాయాలతో పాటు ఇతరాత్ర సౌకర్యాల కల్పనకై చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు.

భూ ఆక్రమణ కాదు.. మిలటరీ పట్టా

భాకరాపేట: భూ ఆక్రమణకు పాల్పడాల్సిన అవసరం తనకు లేదని, మిలటరీ పట్టా భూమిని చదును చేసుకుంటున్నానని భాకరాపేట సర్పంచ్ సాకిరి భూపాల్ తెలిపారు. ఆయన శుక్రవారం విలేకరులతో మాట్లాడుతూ మాజీ సైనికుడినైన తనకు చిన్నగొట్టిగల్లు మండలం దిగవూరు పంచాయతీ సర్వే నంబరు 519లో 5 ఎకరాల భూమిని ప్రభుత్వం ఇచ్చిందన్నారు. అందులో పనులు చేసుకుంటుంటే టీడీపీ నాయకులు అడ్డుపడి, తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని దుయ్యబట్టారు.

ఎమ్మెల్యే పెళ్లి కానుక పంపిణీ


మంగళంలో పెళ్లి కానుక అందజేస్తున్న అశోక్‌రెడ్డి, నాయకులు

తిరుపతి మంగళం: మంగళం సప్తగిరినగర్ పంచాయతీకి చెందిన నూతన వరుడు శ్రీనివాసురాజుకు ఎమ్మెల్యే చెవిరెడి, తుడా చైర్మన్ మోహిత్ రెడ్డి పెళ్లి కానుక పంపించారు. వాటిని శుక్రవారం పంచాయతీ ఇన్‌చార్జ్, ఉప సర్పంచ్ అశోక్‌రెడ్డి, పంచాయతీ అధ్యక్షుడు షేక్ మహ్మద్ కాసీమ్, వార్డు సభ్యులు దీపశ్రీ, మురగేష్, సుధాకర్‌రెడ్డి, నాయకులు సురేంద్రరెడ్డి, మల్లెల నాగరాజు, భాస్కర్‌రెడ్డి, మణి, దేవరాజులు, రాజేష్, కుమార్‌రెడ్డి, ఏపీఆర్‌వో వాసు అందజేశారు.

పాకాలలో..



పాకాల: దామలచెరువు పంచాయతీ బజారు వీధికి చెందిన నూతన వధూవరులు కె.భార్గవ్, హిమసౌందర్యకు చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి పెళ్లి కానుక పంపించారు. వాటిని శుక్రవారం స్థానిక ఉప సర్పంచ్ ఎస్.ఏ.ఇమ్రాన్, పంచాయతీ కన్వీనర్ కె.గౌస్‌బాషా, ఎస్.మహ్మద్ అందజేశారు.

కాంగ్రెస్ మండల కార్యవర్గం ఎన్నిక

రామచంద్రాపురం: కాంగ్రెస్ పార్టీ మండల కార్యవర్గాన్ని శుక్రవారం పీసీసీ ఉపాధ్యక్షుడు వేణుగోపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా చిట్టత్తూరుకు చెందిన ఓం ప్రకాష్‌రెడ్డి, ఉపాధ్యక్షుడిగా అదే గ్రామానికి చెందిన బాలచందర్ ఎన్నికయ్యారు.

యథేచ్ఛగా మజ్జిగ కాలువ ఆక్రమణ

- రూ.7 కోట్ల భూమి కబ్జా
- పగలే ప్రహరీ గోడ కడుతున్న వైనం
- పట్టించుకోని రెవెన్యూ అధికారులు

తిరుపతి రూరల్: తిరుపతి అర్బన్ మండలంలో కోట్లాది రూపాయల ఖరీదు చేసే కాలువ పోరంబోకు స్థలం కబ్జాకు గురైంది. ఇందులో రెవెన్యూ, పోలీసు అధికారులే సూత్రదారులన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. తిరుపతి అర్బన్ సర్వే నంబర్ 242/1బిలో గల 35 సెంట్ల మజ్జిగ కాలువ కబ్జాకు గురైంది. కబ్జాదారులు పోలీసు, రెవెన్యూ అధికారులతో చేతులు కలిపి సులువుగా కొట్టేశారు. ఖరీదైన కాలువ పోరంబోకు స్థలం కబ్జాకు గురైంది ఏ మారుమూలనో కాదు తిరుపతి రూరల్ పోలీస్ స్టేషన్ ఎదురుగా, అర్బన్ తహసీల్దార్, ఎస్పీ కార్యాలయానికి కూతవేటు దూరంలోనే. ఇంతజరుగుతున్నా ఏ ఒక్క అధికారీ పట్టించుకోకపోవడం గమనార్హం.

బలహీనవర్గాలు పోరాడినా....

గతేడాది నవంబర్‌లో మజ్జిగ కాలువ పోరంబోకు స్థలాన్ని ఆక్రమణదారులు చదును చేయగా స్థానికంగా ఉన్న బడుగు, బలహీన వర్గాల ప్రజలు అడ్డుకుని అంబేడ్కర్ చిత్రపటాన్ని ఏర్పాటు చేశారు. అంతేకాకుండా ముత్యాలరెడ్డిపల్లి పోలీసు స్టేషన్ ముందు బైఠాయించి నిరసన తెలిపారు. కోట్లాది రూపాయల విలువ చేసే భూమి ఆక్రమణకు గురవుతున్నా రెవెన్యూ అధికారులు పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తంచేశారు. పేదవాడు సెంటు భూమిలో గుడిసె వేసుకుంటే రెవెన్యూ సిబ్బంది హుటాహుటిన తొలగించి నానా హంగామా చేస్తారని, రూ.7 కోట్ల విలువైన 35 సెంట్ల ప్రభుత్వ కాలువ భూమి కబ్జా గురి అవుతుంటే రెవెన్యూ అధికారులు స్పందించకపోవడం ఏమిటని ప్రశ్నిస్తున్నారు. ఇటీవల జరిగిన తహసీల్దార్ల బదిలీల గ్యాప్‌ను చూసుకుని కబ్జారాయుళ్లు ఆక్రమించుకున్న కాలువను చదునుచేసి చుట్టూ ప్రహరీ సైతం నిర్మించారు. ఇంత జరుగుతున్నా రెవెన్యూ, పోలీస్ అధికారులు అటువైపు కన్నెత్తి చూడడం లేదని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేశారు. జిల్లా కలెక్టర్ స్పందించి పూర్తి స్థాయిలో విచారించి ఆక్రమణదారులపైనే కాకుండా వారికి అండగా నిలిచిన తిరుపతి అర్బన్ రెవెన్యూ అధికారులు, పోలీసులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.


తిరుపతి రూరల్ పోలీస్ స్టేషన్ ఎదుట మజ్జిగ కాలువను ఆక్రమించి నిర్మించిన ప్రహరీ గోడ

యాత్ర-2 విజయవంతంపై బైక్ ర్యాలీ


బైక్ ర్యాలీ చేస్తున్న చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి

చంద్రగిరి: యాత్ర–2 సినిమా విజయవంతం కావడంతో వైఎస్సార్ సీపీ శ్రేణులు శుక్రవారం జైత్ర యాత్ర చేపట్టారు. చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డి పార్టీ శ్రేణులతో కలిసి మార్కెట్ యార్డు నుంచి చంద్రగిరి పాతపేటలోని ఎస్వీ సినిమా థియేటర్ వరకు బైక్ ర్యాలీ చేశారు. అనంతరం అభిమానులతో కలిసి చిత్రాన్ని తిలకించారు. ఆయన మాట్లాడుతూ వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డిపై చేసిన కుట్రలు, వాటిని ఆయన ఛేదించి ప్రజా నాయకుడిగా ఎలా ఎదిగారో చిత్రంలో చూపించారని పేర్కొన్నారు.

పరామర్శ

పాకాల: మండలంలోని ఆదినపల్లి పంచాయతీ కన్వీనర్ కె.బాలకృష్ణనాయుడుని శుక్రవారం చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి తనయుడు చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డి పరామర్శించారు. ఇటీవల బాలకృష్ణనాయుడు అన్న పురుషోత్తంనాయుడు మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న హర్షిత్‌రెడ్డి గ్రామానికి చేరుకుని కుటుంబ సభ్యులను పరామర్శించారు. పురుషోత్తం నాయుడు చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అలాగే బాణసంచా పేలుస్తూ గాయపడిన కె.వడ్డేపల్లికి చెందిన ఎస్.గురునాథంను శుక్రవారం చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి తనయుడు చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డి పరామర్శించారు. అతను త్వరగా కోలుకునేలా మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను కోరారు. ధైర్యంగా ఉండాలని, అండగా ఉంటామని గురునాథంకు సూచించారు. వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ నంగా నరేష్‌రెడ్డి, స్టేట్ బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ రఘుపతి, ఎంపీపీ లోకనాథం, హరిప్రసాద్‌రెడ్డి, విశ్రాంత మేజర్ లోకనాథరెడ్డి, మోహన్‌నాయుడు, అనిల్, హరీష్, మురళి, శ్రీరాములురెడ్డి, గణేష్, మునీర్, యశ్వంత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


పురుషోత్తం నాయుడికి నివాళులర్పిస్తున్న చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డి

ఊరు వాడా జగనన్నకే మద్దతు


బోడేవాండ్లపల్లెలో పల్లెబాటలో చెవిరెడ్డి మంజుల

భాకరాపేట: ఊరు వాడా ఎక్కడికి వెళ్లినా జగనన్నకే మద్దతు పలుకుతున్నారని ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి తమ్ముడి భార్య చెవిరెడ్డి మంజుల తెలిపారు. ఆమె శుక్రవారం సర్పంచ్ మధుసూదనరెడ్డి ఆధ్వర్యంలో ఎర్రావారిపాళెం మండలం బోడేవాండ్లపల్లె పంచాయతీలో పల్లెబాట చేపట్టారు. ఇంటింటికీ వెళ్లి ఫ్యాను గుర్తుకు ఓటు వేసి వైఎస్సార్ సీపీని గెలిపించాలని అభ్యర్థించారు. మారుమూల అటవీ సమీప గ్రామంలోనూ అభివృద్ధి పనులను చేపట్టిన ఘనత తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి, ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డికి దక్కుతుందన్నారు. ఎంపీపీ రెడ్డెమ్మ, చెంగల్‌రెడ్డి, జెడ్పీటీసీ కరుణాకర్‌రెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు నాగార్జునరెడ్డి, గ్రామ అధ్యక్షుడు రవి, డివిజన్ అధ్యక్షుడు శంకర్‌రెడ్డి, నాగిరెడ్డి, చంద్రారెడ్డి, పూజారిరమణ, హరి, వెంకటశిద్దులు, కృష్ణయ్య పాల్గొన్నారు.





శ్రీశైలానికి జెడ్పీటీసీ మహా పాదయాత్ర

- 9 రోజుల్లో 400 కిలోమీటర్ల పయనం
- వైఎస్సార్‌సీపీ నాయకుల సత్కారం

చంద్రగిరి: పంచాక్షరి, అష్టాక్షరిలో వేరు కాదని, శివకేశవులు ఇద్దరూ ఒకటేనని చాటి చెప్పేందుకు చంద్రగిరి జెడ్పీటీసీ చిల్లకూరి యుగంధర్ రెడ్డి కంకణం కట్టుకున్నారు. ఆరేళ్లుగా 108 రోజుల పాటు గోవింద మాల ధరించి చివరి రోజున శ్రీశైలానికి పాదయాత్ర చేస్తున్నారు. ఆయన గోవింద మాల ధరించి 108 రోజులు పూర్తి కావడంతో శుక్రవారం ఉదయం స్థానిక టవర్‌క్లాక్ సమీపంలోని వినాయక స్వామి ఆలయం నుంచి పాదయాత్ర చేపట్టారు. ఆయన మాట్లాడుతూ గతంలో వరుసగా 10 ఏళ్లు గోవింద మాల ధరించి 108 రోజుల పాటు శ్రీవారి మెట్టు మార్గం గుండా తిరుమల శ్రీవారి దర్శనానికి వెళ్లానని తెలిపారు. ప్రస్తుతం ఆరేళ్లుగా 108 రోజులు గోవింద మాల ధరించి చంద్రగిరి నుంచి శ్రీశైలానికి 400 కిలోమీటర్ల పాదయాత్ర చేసి స్వామిని దర్శించుకోనున్నట్లు తెలిపారు. ఈ నెల 18వ తేదీ నాటికి శ్రీశైలం చేరుకుంటానని పేర్కొన్నారు. జగతిలో సృష్టికి మూలం శివకేశవులు అని, వారు వేరు కాదు, ఇద్దరు ఒక్కటేనని నినాదంతో ప్రతి ఏటా శ్రీశైలం వెళుతున్నట్లు తెలిపారు. పాదయాత్రగా శ్రీశైలం వెళుతున్న జెడ్పీటీసీ చిల్లకూరి యుగంధర్ రెడ్డిని పలువురు నాయకులు సత్కరించారు.


జెడ్పీటీసీ యుగంధర్ రెడ్డిని సత్కరిస్తున్న చంద్రగిరి వైఎస్సార్‌సీపీ నాయకులు

వెరిటాస్ సైనిక్ స్కూల్‌ను ఆకస్మిక తనిఖీ చేసిన జేసీ



రామచంద్రాపురం: మండలంలోని సీరామాపురం సమీపంలో ఉన్న వెరిటాస్ సైనిక్ స్కూల్‌ను శుక్రవారం జేసీ శుభం భన్సల్ తనిఖీ చేశారు. విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలను ఆరా తీశారు. పాఠశాల రికార్డులను పరిశీలించారు. ఆయన వెంట డీఈవో శేఖర్ ఉన్నారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

తిరుపతి రూరల్: తిరుపతి నగరంలోని విద్యుత్ సబ్‌స్టేషన్ల పరిధిలో విద్యుత్ లైన్ల మరమ్మతులు, చెట్ల కొమ్మల తొలగింపు కారణంగా శనివారం పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపేస్తున్నట్లు ఎస్పీడీసీఎల్ తిరుపతి డివిజన్ ఈఈ వాసుదేవరెడ్డి తెలిపారు. ఉదయం 9 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు టీకేస్ట్రీట్, నాదమునివీధి, పార్లవీధి, యాదవ వీధి, ఆకుతోట వీధి, రెడ్డి అండ్ రెడ్డి కాలనీ, కొర్లగుంట, భవానీనగర్, రైల్వేకాలనీ, రుయా ఆసుపత్రి, బర్డ్ ఆసుపత్రి, అలిపిరి టోల్‌గేట్, కేబీ లేఅవుట్, అంబేడ్కర్‌కాలనీ, గాలివీధి, టీనగర్, మాడవీధి, ఎన్జీవోస్ కాలనీ, ఖాదీకాలనీ, రామచంద్రనగర్, శాంతినగర్, వరదరాజనగర్, యశోదనగర్, సిరిపురంకాలనీ, కేటీరోడ్డు, సప్తగిరినగర్, తిరుమల బైపాస్ రోడ్డు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదని, వినియోగదారులు సహకరించాలని కోరారు.

